
ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు మానవహారం ర్యాలీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పాలకవర్గాలు ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసాయని, వారి నిర్లక్ష్యంతో శిశుమరణాలు, అంటువ్యాధులు ప్రభలి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయినారని తెలిపారు. నేడు ప్రజల ఇంటి ముంగిటకు వైద్యం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, ఉప వైద్యాధికారి నిరంజన్, డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, సాహితీ, వెంకటరమణ,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, యూనియన్ లీడర్ యాతాకుల మధుబాబు, ఏఎంఓ షాబుద్దీన్, శైలజ, చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, షేక్ మదర్, అపర్ణ వెంకట్, కందుల చంద్రశేఖర్, వంటిపులి శ్రీనివాస్, సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 17 మే 2023

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-మునగాల

జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం కింద పనిచేసే కూలీలకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. మంగళవారం తాడువాయి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం చేసిన పనులకు వేతనాలు విడుదల కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కూలీలకు ఈ ఏడాది కూడా నాలుగు వారాల వేతనాలు అందలేదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు అరే రామకృష్ణారెడ్డి, ఉపాధి హామీ కూలీలు మెట్లు నాగమ్మ, వెంకటమ్మ వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలను గమనిస్తున్న దేశ ప్రజలు

- బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించడం ఖాయం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్

దేశంలో బీజేపీ చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలపరిధిలోని నేలపట్ల గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కర్నాటక ప్రజలు తిప్పికొట్టారన్నారు. కర్నాటరాష్ట్ర ప్రజలు తెలివితో ఓటు ద్వారా బీజేపీని ఓడించి తగిన బుద్ధి చెప్పారన్నారు. తెలంగాణలో బీజేపీని అడుగుపెట్టనీయవద్దని తెలిపారు. దేశంలో కులాల మధ్య, మతాల మధ్య బీజేపీ ఘర్షణ సృష్టిస్తుందని విమర్శించారు.దేశంలో మతోన్మాద ఆటలు చెల్లవన్నారు.సీపీఐ(ఎం) అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేశం, మండలకార్యదర్శివర్గ సభ్యులు తడక మోహన్, ఎంపీటీసీలు తడక పారిజాత, చెన్నబోయిన వెంకటేశం, శాఖ కార్యదర్శి దబ్బటి బక్కయ్య, సహాయకార్యదర్శి ఎనమాల సంజీవ, నాయకులు సప్పిడి రాంరెడ్డి, తడక రామాంజనేయులు, బుట్టి కృష్ణ, పబ్బు అశోక్, బత్తుల శంకర్, వార్డుసభ్యులు బూడిద వాణి, పిల్లలమర్రి లలిత, మద్దోజు అరుణ, మహిళా నాయకురాళ్లు పొట్లపల్లి బాయమ్మ, పబ్బు కవిత, దబ్బటి మహేశ్వరి, బుట్టి ఆండాలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎండి.జహంగీర్

రైతులకు సకాలంలో రుణాలు అందించాలి

- మంజూరు చేసే రుణాలకు బ్యాంకర్లు ముందుండాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా రైతులు ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నందున సకాలంలో బ్యాంకర్లు రుణాలు అందించే విధంగా ముందుకు రావాలని కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో



బ్యాంకర్లతో నిర్వహించిన డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రైతులకు, పేదలకు మంజూరు చేసే బ్యాంకు రుణాల విషయంలో బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు.జిల్లాలో బ్యాంకు లోన్ ఇప్పటివరకు వినియోగించని 3,500 మంది రైతులను గుర్తించి వారికి బ్యాంకుల ద్వారా రుణాలు అందజేశామన్నారు.ఈ సంవత్సరానికి 10,000 మంది కొత్త రైతులకు లోన్ అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులతో పాటు చిరు వ్యాపారులకు వారికి మంజూరు చేసే బ్యాంకు రుణాల విషయంలో కొన్ని బ్యాంకులు ముందుకురావడం లేదని ప్రతి బ్యాంకు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకార్లు లక్ష్యానికి మించి రుణాలను అందించడం అభినందనీయమన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.4700.2కోట్లు లక్ష్యం కాగా 150శాతం వృద్ధిసాధించి రూ.7069.93కోట్లు రుణాలను అందించామన్నారు.వీటిలో వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.2452.40కోట్లకు రూ.2626.79కోట్ల లక్ష్యం సాధించినట్లు వివరించారు.వ్యవసాయ అనుబంధ రుణాలు రూ. 1217.13కోట్ల లక్ష్యానికి గాను రూ. 1967.35కోట్లు, పరిశ్రమలకు రూ.395.46కోట్లకు గాను రూ. 759.24కోట్లు, విద్యా రుణాలు రూ.32. 38కోట్లకు గాను రూ. 20.78కోట్లు, గృహరుణాలు రూ.18.03కోట్లుకు గాను రూ.70.06కోట్లు, స్వయం సహాయకసంఘాల లక్ష్యం రూ.715.79కోట్లకు గాను రూ. 583.24కోట్ల రుణాలను అందించినట్లు తెలిపారు. లక్ష్యాలను సాధించని బ్యాంకులను కలెక్టర్ కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా 200 యూనిట్లకు 156 యూనిట్లు గ్రౌండ్ చేసినందుకు డీఆర్డీఏ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్బీఐ ప్రతినిధులు అనిల్ కుమార్, నాబార్డు జీఎం సత్యనారాయణ, ఎస్బీఐ ఏజీఎం జ్యోతి, ఎల్‌డీఎం సీహెచ్.బాపూజీ, డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, బ్యాంకర్లు, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడంలో తెలంగాణ ముందంజ

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో సీఎం కప్ -2023 క్రీడా కార్యక్రమాలను చేపట్టామని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో రాణించి, దేవరకొండ నియోజకవర్గానికి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు సదుపాయాలు కల్పించి వారి నైపుణ్య ప్రదర్శించే అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీలు నల్లగసు జాన్ యాదవ్, వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, పీఏసీఎస్ చైర్మెన్ వెల్గురి వల్లపురెడ్డి, ఆర్డీఓ గోపిరాం, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీ, ఎంపీడీఓ శర్మ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, పొన్నబోయిన సైదులు, రేపాని ఇద్దయ్య, ముడవత్ జయప్రకాష్ నారాయణ, మాచర్ల అంజయ్య, నోముల యాదయ్య కొర్ర రాంసింగ్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ఆటలు ఇక సాగవు

- మతోన్మాద పార్టీలకు తెలంగాణలో స్థానం లేదు
- ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి
- బలమైన పోరాటాలకు కార్యచరణ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ మనుషుల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ ఆటలు ఇక సాగవని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెంటిమెంట్లతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని గద్దెదించేందుకు ప్రజల సిద్ధమయ్యారని చెప్పారు. కర్ణాటక ప్రజలు తెలివితో ఓటు ద్వారా బీజేపీకి బుద్ధి చెప్పారని, ఆ ఫలితాలు దేశవ్యాప్తంగా రాబోతున్నాయని చెప్పారు. లౌకిక పార్టీలతో కలిసి దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టబోతున్నామని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ప్రజలు తిప్పికొడతారని చెప్పారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గుర్తించారన్నారు. ఓటు అనే ఆయుధంతో ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రారంభించి నెలన్నర రోజులు అవుతున్న కొనుగోలు కేంద్రాలలో కుప్పలు తెప్పలుగా దాన్యపురాసులు ఉన్నాయని వాపోయారు. కొనుగోలు మందకొడిగా సాగుతున్నాయని, లారీల కొరత కారణంగా ధాన్యం ఎగుమతి కావడం లేదని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. కేంద్రాలలో దాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని తరలించాలని చెప్పారు. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారీ ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, కందాల ప్రమీల, పాలడుగు ప్రభావతి, పాలడుగు నాగార్జున, ఎండీ.హాసం, బండ శ్రీశైలం, కునిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

అభివృద్ధి కోసం మరో పోరాటం తప్పదు

- దుబారా ఖర్చుతోనే ప్రాజెక్టులన్ని పెండింగ్
- జూన్ 4న సూర్యాపేటలో ప్లీనరీ సమావేశం
- టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు గడిచినా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కోసం మరో పోరాటం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం చేసిన దుబారా ఖర్చుతోనే తెలంగాణ రాష్ట్రంలోని ప్రాజెక్టులని పెండింగ్‌లో పడ్డాయని ఆరోపించారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ ప్లీనరీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చూస్తే రాష్ట్రంలో పాలన ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేయాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులది అయినప్పటికీ ఇక్కడ మాత్రం మిల్లర్లు వారికి ఇష్టం ఉన్న రీతిలో కొనుగోలు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. దోపిడీ దారులకు కొమ్ము కాస్తున్న ప్రభుత్వం, రాష్ట్రంలోని అన్ని వర్గాలను నిర్లక్ష్యం చేసిందని దోపిడి దారులకు కోమ్ముగాస్తున్న ప్రభుత్వానికి పాలించే అర్హత లేదన్నారు. పంచాయతీ కార్యదర్శుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరితే పాలేరులపై భూస్వాముల పెత్తనం మాదిరిగా ప్రభుత్వం వ్యవహరించిందని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజాప్రతినిధుల కమిషన్ల కోసమే కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఇలాంటి ప్రభుత్వం పోవాలి. ప్రజల సంక్షేమం కోసం ఒక లక్ష్యం కోసం పని చేసే వారు రావాలన్నారు. జూన్ 4వ తేదీన జరిగే ప్లీనరీ సమావేశానికి ప్రజలు అందరు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు కేంద్రంగా గల రాజకీయాలు రావాలని ప్రజా సంక్షేమం మే లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకోవాలి అన్నారు. ఆశించిన తెలంగాణ నిర్మాణం జరగలేదని తెలంగాణ అభివృద్ధి కోసం మరో పోరాటం ఉదృతంగా చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారబోయిన శ్రీధర్, నాయకులు పులి పాపయ్య, పాపిరెడ్డి, ధీరవత్ వీరా నాయక్, వంగాల వెంకటరెడ్డి, శివ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పేదల శ్రేయస్సుకే సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

పేదల శ్రేయస్సు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం చిట్యాలలోని బీఎస్.రెడ్డి గార్డెన్స్‌లో చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను, 34 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకం యావత్ ప్రపంచంలోని ఏ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కోలను సునీత వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, తాసిల్దార్ జక్కార్తి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్ పలువురు సర్పంచులు పాల్గొన్నారు.





అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా అరెస్టు

- రూ.10లక్షల విలువైన 103కేజీల గంజాయి, 5 సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ

అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.10లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కే.అపూర్వరావు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పూర్తి వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా డీజీపీ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో బాగంగా టాస్క్ ఫోర్స్ బృందం, కేతపల్లి పోలీసులు విశ్వసనీయ సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున కేతపల్లి పీఎస్ పరిధిలోని ఎన్‌హెచ్ 65 కొర్లపహాడ్ టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులను చూసి కొద్ది దూరంలో బస్సుని ఆపి పారిపోయేందుకు యత్నించగా వారిని పట్టుకొని తనిఖీ చేసినట్టు తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న వారిలో ఒడిస్సా స్టేట్ మాల్కంగిరి జిల్లా పొడియాకు చెందిన సెంట్రింగ్ వర్కర్ అశోక్ తారఫ్దర్, అదే ప్రాంతానికి చెందిన స్టూడెంట్ అబిజిత్ తారఫ్దర్, సెంట్రింగ్ వర్కర్ ఫణి తారఫ్దర్, మధ్యప్రదేశ్ స్టేట్ శాజాపూర్ జిల్లా అగర్ మాల్వా మండలం లక్ష్మీదాకు చెందిన జీవన్ సింగ్ యాదవ్, ఒరిస్సా రాష్ట్రం కలిమెల బాపన్పల్లికి చెందిన సెంట్రింగ్ వర్కర్ ధనుజయ్ బిశ్వాస్, అదే ప్రాంతానికి చెందిన శిఖా బిశ్వాస్‌లను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. ఒరిస్సాకు చెందిన వినయ్, హైదరాబాద్‌కు చెందిన వివేక్లు పరారీలో ఉన్నారని వివరించారు. నిందితుల వద్ద ఉన్న బ్యాగులో సూమారు రూ. 10లక్షల విలువైన 43 గంజాయి ప్యాకెట్లు (103 కేజీలు) గంజాయిని స్వాధీనం చేసుకొని వీరిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. ఒరిస్సా నుండి హైదరాబాద్ కి వెళ్తున్న ప్రయివేట్ బస్సులో ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాంగిరి నుండి గంజాయిని హైదరాబాద్‌కు తరలిస్తున్నామని, ఒరిస్సా స్టేట్ మాల్కంగిరికి చెందిన గంజాయి వ్యాపారం చేసే వినయ్ ద్వారా గంజాయిని హైద్రాబాద్‌లో వినయ్‌కి తెలిసిన వ్యక్తి వివేక్ కు సరఫరా చేయుటకు వెళ్తున్నామని చెప్పారన్నారు. వీరికి ఒక్కొకరికి రూ.10,000లతో పాటు ప్రయాణ ఖర్చులు కూడా ఇస్తారని తెలిపారు. వీరి వద్ద నుండి సుమారు రూ.10 లక్షల విలువైన గంజాయితో పాటు 5 సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు పంపించామన్నారు. కేసులో నల్లగొండ డీఎస్పీ నర్సింహ రెడ్డి పర్యవేక్షణలో చేధించిన శాలిగౌరారం సిఐ రాఘవరావు, కేతేపల్లి ఎస్ఐ అనిల్‌రెడ్డి, సిబ్బంది అంజద్, నాగేశ్వరరావు, కిశోర్, సురేశ్, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని అభినంధించారు.

కొత్తసభ్యుల సభ్యత్వం రద్దు చేయాలని ధర్నా



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

టేకుమట్ల మత్స్యశాఖ కొత్త సభ్యుల సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని ఆ సంఘం మాజీ వైస్ చైర్మెన్ దాసరి నగేష్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మత్స్యశాఖ కార్యాలయం వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల గ్రామంలో 700 మత్సశాఖ కుటుంబాలు ఉండగా కేవలం మూడు కుటుంబాల లోని సభ్యులను 22మందిని కొత్త సభ్యులుగా చేర్చుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని కొత్త సభ్యులుగా చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అధికారి రూపేందర్‌సింగ్‌కు అందజేశారు.ఈ ధర్నాకు నాయకులు ఉప్పు శ్రీనివాస్ నాయుడు, పిండుగా నాగేందర్ మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారులు బంటు యాదయ్య, నక్క నగేష్,ఆంజనేయులు, కాటమయ్య, వెంకన్న,శ్రీనివాస్, భద్రయ్య,దాసరికాటమయ్య,సత్యం శ్రీను, దాసరి రాములు, బొడ్డు శ్రీను, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ, కాంగ్రెస్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

మతోన్మాద బీజేపీకి, దిక్కు దివానా లేని కాంగ్రెస్ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో చిత్తుగా ఓడినా, బీజేపీ వాళ్లకు ఇంకా బుద్ధి రావడం లేదన్నారు. తెలంగాణలో అస్సాం సీఎం బిశ్వంత్ శర్మ చేసిన వ్యాఖ్యలు సరైనవి కాదన్నారు. మత కల్లోలాలు లేపి ఎలాగైనా అధికారంలోకి రావాలని బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులకు కూడా రాష్ట్రంలో ఇంకా బుద్ధి రావడం లేదని, కర్ణాటక ఎన్నికల ఫలితాలు వచ్చి నాలుగు రోజులైనా ఇంకా కర్ణాటకలో సీఎంని నిర్ణయించే స్వేచ్ఛ ఆ పార్టీ నాయకులలో లేదని పేర్కొన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎలా నాయకత్వం వహిస్తుందనేది ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ సవాళ్ల ఊహల్లో తెలియాడుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పప్పులు ఉడకవని, ఇక్కడ ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే యావత్ తెలంగాణ సమాజం నడుస్తుందన్నారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ కల్లోలం చూస్తూనే ఉన్నాం..అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులే తిరుగుబాటు చేసి, రాజకీయ అస్థిరత్వం తెచ్చారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్ నాయకత్వమే శరణ్యం అని చెప్పారు. కర్ణాటకలో బీజేపీకి ప్రజలు సరైన బుద్ధి చెప్పారు. అంతర్గత విభేదాలతో నానాటికి కాంగ్రెస్ పార్టీ కునారిల్లి పోతుంది. కేసీఆర్ నాయకత్వంలోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.



ప్రకాశ్‌కు మరో సత్కారం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన జర్నలిస్టు, రచయిత మిర్యాల ప్రకాశ్ మరో సత్కారాన్ని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాహితీ గోదావరి, హైదరాబాద్‌కు చెందిన నవభారత్ నిర్మాణ సంస్థ సంయుక్తంగా కవిత్వ రచన కార్యశాలను సికింద్రాబాద్‌లోని అమృత్ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించింది. అనంతరం "కుటుంబ సంబంధాలు" అన్న అంశంపై కవి సమ్మేళనం నిర్వహించారు. నిర్వాహకులు తెలుగు రాష్ట్రాలకు చెందిన 25 మంది కవులకు అవకాశం కల్పించగా తన కవితను వినిపించి, సంస్థల నిర్వాహకులు ర్యాలీ శ్రీనివాస్, సూరేపల్లి రవికుమార్ ప్రశంసాపత్రం అందించి సన్మానించారు. ప్రముఖ రచయిత్రి రాధా కుసుమ పర్యవేక్షణలో కవి సమ్మేళనం నిర్వహించారు.

సీఎం కప్ క్రీడలు ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-నకిరేకల్

సీఎం కప్ క్రీడలను సీఎం కప్ కన్వీనర్, ఎంపీపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు మంగళవారం టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మట్టిలో దాగివున్న క్రీడ ఆణిముత్యాలను వెలికి తీసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కప్ క్రీడలను ప్రారంభించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అండాలు, పీఈటీ చింతకాయల పుల్లయ్య, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పేదింట మెరిసిన విద్యాకుసుమం..

- కూలి పని చేస్తూనే ఇంటర్మీడియట్‌లో 412 మార్కులు
- నాన్న ఆశయం, అమ్మ కష్టానికి నజరానాగా భవాని కాలేజీ ఫస్ట్
- జాల భవానికి అండగా నిలిచిన బింగి మహేష్ యాదవ్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చదువుకోవాలని కోరిక...నాన్నకు ఇచ్చిన మాట, నాన్న ఆశయాన్ని నెరవేర్చాలని తన చదువుకు పేదరికం అడ్డు కాదని... అమ్మ చేస్తున్న కష్టానికి తోడుగా సెలవు రోజుల్లో కూలి పనికి వెళ్తూ గురువులు చూపిన మార్గంలో విద్యాబుద్ధులు నేర్చుకుని పేద ఇంట్ల మెరిసిన విద్యాకుసుమం జాల భవాని కథనం ఇది...

కూలి పని చేస్తూ..ఇంటర్మీడియట్ పరీక్షలో 412 మార్కులు

మండల పరిధిలోని తొండలవాయ్ గ్రామానికి చెందిన జాల భవాని తండ్రి జాల శ్రీనివాస్ రోజువారి కూలి పని చేస్తూ ప్రమాదవశాత్తు ఓ రైస్ మిల్లులో 8 సంవత్సరాల క్రితం మరణించారు. జాల భవానికి తనకంటే పెద్ద సోదరి, తనకంటే చిన్న సోదరుడు, సోదరి ఉన్నారు. భవాని తల్లి జాల లక్ష్మి తనకు ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసుకుంటూ వ్యవసాయ పనులు లేనప్పుడు రోజువారి కూలీ పనికి వెళ్తూ వచ్చిన ఆదాయంతో ఇంటిని నడుపుతున్నారు. అమ్మ చేస్తున్న కష్టాన్ని చూడలేక జాల భవాని అమ్మకు తోడుగా సెలవు దినాల్లో వీలైనప్పుడల్లా కూలీ పనికి వెళ్తూ అండగా నిలుస్తున్నారు. ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 9.0 సాధించి పాఠశాల ఫస్టుగా నిలిచింది. ఇంటర్మీడియట్ నార్కట్ పల్లి పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో బైపీసీలో చేరింది. 412 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది.

నాన్న ఆశయం, అమ్మ కష్టంకు నజరానాగా కాలేజీ ఫస్ట్

భవాని తండ్రి చిన్నతనంలోనే ప్రమాదంలో మరణించారు. 4వ తరగతిలో ఉన్నప్పుడే డాక్టర్ కావాలని నాన్న కోరుకునేవారని,



ఆయన ఆశయ సాధన కోసం అమ్మ చేస్తున్న కష్టానికి నజరనాగా చదువులో రాణిస్తూ.. బైపీసీలో 412 మార్కులు సాధించి కాలేజ్ ఫస్ట్ వచ్చింది.

భవానికి అండగా బింగి మహేష్ యాదవ్

తొండలవాయ్ గ్రామానికి చెందిన జాల భవాని ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షలో 412/440 మండల్ ఫస్ట్ ఉత్తీర్ణత సాధించారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన బింగి మహేష్ వారి ఇంటికి వెళ్లి భవానిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ సెకండియర్‌కి అయ్యే కళాశాల ఫీజు సుమారు రూ.12 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి కొండయ్య, ఎలగబోయిన మోహన్, స్టాలిన్, సతీష్, శివశంకర్, నాగరాజు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

లారీలు రావడంలేదని హైవేపై రైతుల ధర్నా

- రోడ్డుపై ధాన్యం పోసి నిప్పంటించి నిరసన



నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్‌కు వడ్లలారీలు రావడంలేదని ఆగ్రహం చెందిన రైతులు నల్లగొండ నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే చలకుర్తి ఎక్స్ రోడ్డు పై మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యాన్ని రోడ్డుపై పోసి నిప్పంటించారు. అనంతరం రైతులు మాట్లాడుతూ గత పది రోజులుగా ఐకేపీ సెంటర్‌లో వడ్లు కాంటాలు వేసినప్పటికీ మాచర్ వస్తున్నా ఎగుమతి చేసెందుకు గాను లారీలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అగ్ర వ్యక్తం చేశారు. ప్రభుత్వంగానీ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ హైవేపై సుమారు గంటపైగా రైతులు ఆందోళనకు దిగడంతో కిలోమీటర్ మేరకు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వెంటనే అక్కడికి పోలీసులు వచ్చి రైతులతో మాట్లాడి లారీలు వచ్చేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ధర్నాను విరమింప చేశారు.

దమయంతి కుటుంబ సభ్యులకు పరామర్శ



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఇటీవల అనారోగ్యంతో మరణించిన గుమ్మి దమయంతి కుటుంబ సభ్యులను విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం రాత్రి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న



వెంకటరెడ్డి, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, జిట్ట చంద్రకాంత్, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దమయంతికి నివాళులర్పించిన శాసనమండలి చైర్మెన్

చిట్యాల పట్టణానికి చెందిన రిటైర్డ్ డీటీసీఓ గుమ్మి వెంకట పాపిరెడ్డి, ప్రముఖ బిల్డర్ గుమ్మి రాంరెడ్డి తల్లి గుమ్మి దమయంతమ్మ దశదిన కార్యక్రమం మంగళవారం చిట్యాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, పట్టణ ప్రముఖులు కోమటిరెడ్డి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-కేతపల్లి

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు విమర్శించారు. కేతేపల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్మార్గ భవనంలో మంగళవారం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న వెంకులు మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం వ్యవసాయ సాగు పనులు సమీపిస్తున్నప్పటికీ నేటికి ధాన్యం కొనుగోలు పూర్తి కాకపోవడం చాలా విచారకరమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 40 శాతం ధాన్యం కొనుగోలు మిగిలిపోయి రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) నాయకులు గుండగాని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి చింతపల్లి మారయ్య, నాయకులు కర్ర బాలయ్య, ఆదిమల సుధీర్, చెవుగోని నాగయ్య, చెరుకు సత్తయ్య గోలి ఎల్లయ్య పాల్గొన్నారు.



బాధితులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

యాదాద్రి పవర్ ప్రాజెక్టులో భూమిని కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన బాధితులు జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన దీక్ష మంగళవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. భూములు కోల్పోయిన దళిత, గిరిజన, యాదవుల కు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాధితులు మంద నాగేంద్రబాబు, కోటరాజు, మంద మధు, పలువురు తెలంగాణ జన సమితి నాయకులు పాల్గొన్నారు.

వీఆర్ఏలకు పే స్కేల్ జీఓ అమలు చేయాలని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వీఆర్ఏలకు పే స్కేల్ జీఓ అమలు చేసేవిధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు మండల కేంద్రంలో మంగళవారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నకిరేకల్ నియోజకవర్గం మండలాల వీఆర్ఏలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామలింగం, శివ, కృష్ణవేణి, నార్కట్ పల్లి, కట్టంగూర్,చిట్యాల ,రామన్నపేట, నకిరేకల్,కేతేపల్లి మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఓటరు జాబితాకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- జూన్ 1 నుండి ఈవీఎంల తనిఖీ
- అదనపు కలెక్టర్ భాస్కరరావు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

భారత ఎన్నికల సంఘం ఆదేశాలననుసరించి పారదర్శకంగా తప్పులు లేని ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో నమోదు, మార్పులు, చేర్పులు, సవరణలపై వచ్చిన దరఖాస్తులపై బీఎల్‌ఓలు డోర్ టు డోర్ వెళ్లి విచారణ నిర్వహిస్తున్నట్లు వివరించారు. మే 10 నాటికి వచ్చిన ఫారం 6, 7, 8 దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ జాబితా పై అభ్యంతరాలు వుంటే ఎన్నికల నమోదు అధికారి లేదా జిల్లా ఎన్నికల అధికారికి తెలుపాలని చెప్పారు. ప్రతి వారం ఓటర్ జాబితా తయారీపై రాజకీయ పార్టీల సమావేశంలో నాలుగవ వారం సమావేశం నిర్వహించనున్నట్లు, ఇప్పటికీ 3 వారాలు సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఒక ఇంటి నెంబర్‌లో ఆరుగురు లేదా ఆరుగురి కంటే ఎక్కువ ఓటర్‌లు ఉంటే బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఫారం 8 ద్వారా సవరణలు చేస్తున్నట్లు తెలిపారు. బూత్ వారీగా రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్‌లను నియమించి పేర్లు అంద చేయాలని ఆయన సూచించారు. జూన్ ఒకటవ తేదీ నుండి ఈవీఎంల మొదటి స్థాయి తనిఖీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల డీటీ విజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు పిచ్చయ్య, సీపీఐ(ఎం) నాయకులు పీ. నర్సిరెడ్డి, బీజేపీ నాయకులు, లింగ స్వామి, టీడీపీ నాయకులు సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన పెరగాలి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

దేశంలో సడెన్ కార్డియాక్ట్‌తో 15 లక్షల మంది చనిపోయారనీ, దేశ వ్యాప్తంగా రెండు శాతం మందికి మాత్రమే సీపీఆర్‌పై అవగాహనా ఉందని, ప్రతి ఒక్కరికి అవగాహన పెరగాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నార్కట్‌పల్లి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీపీఆర్ శిక్షణ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, స్థానిక వైద్యాధికారి సారా సుల్తానా, సీపీఆర్ వైద్యాధికారి రామకృష్ణ, తహసిల్దార్ పులి సైదులుగౌడ్, ఎండిఓ యాదగిరి గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, ఆర్టీసీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రయ్య మృతికి సీపీఐ(ఎం) సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు మాచర్ల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆయన మృతదేహానికి సందర్శించి ఎర్రజెండా కప్పి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నతనం నుండి పార్టీ పక్షాన నిలిచి ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందున్నాడని ఆయన సేవలను కొనియాడారు. గ్రామంలో పార్టీ పటిష్టత కోసం కృషి చేశారని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ వెన్నంటి ఉన్నాడన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ కార్యదర్శి సాకుంట్ల నరసింహ మాజీ ఎంపీటీసీ ఎరకల అంజయ్య, సీపీఐ(ఎం) నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసిన యాదవ సంఘం నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన గోకుల కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు ఏళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం అభివృద్ధికి సహకరించవలసిందిగా ఎమ్మెల్యేను కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు , సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డెంగ్యూపై అవగాహనా ర్యాలీ

నవతెలంగాణ-నకిరేకల్

జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలో అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడి అందులో దోమలు తయారై డెంగ్యూ వ్యాధి వస్తుందన్నారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి దోమల నుండి రక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ బాలాజీ, సబ్ యూనిట్ అధికారి రాపోలు రవి, కౌన్సిలర్‌లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023-24కు సంబంధించి బెస్ట్ అవైలబుల్ పథకం కింద జిల్లాకు మంజూరైన 100 సీట్లలో చేరేందుకు అర్హులైన విద్యార్థులు జూన్ 2వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 90 సీట్లు ఎస్టీ ఉపకులాలకు, 10 సీట్లు పీటీజీ కులాలకు కేటాయించబడినట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9515181080 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టర్

యువత క్రీడల్లో రాణించాలని డీఆర్డిఓ ఏపీడి శైలజ అన్నారు. నల్లగొండ మండల స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలు మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన కబడ్డీ పోటీల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకునే క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు బొమ్మపాల గిరిబాబు, విమల, కవిత, రాజు, వరమ్మ మద్ది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-నాంపల్లి

ఇటీవల తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 984 మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచిన నాంపల్లి మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన వెలగపురి నిక్షితను స్వేరో స్టూడెంట్స్ యూనియన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్ మంగళవారం సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ విషయంలో ఎలాంటి అవసరం ఉన్న స్వేరోస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అండగా ఉంటుందని విద్యార్థినికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాజేష్, శివ పాల్గొన్నారు.



పీఏసీఎస్ చైర్మెన్‌గా నారాయణరెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మెన్‌గా రేగట్టే నారాయణరెడ్డి మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి రాంబాయి తెలిపిన వివరాల ప్రకారం గతంలో ఉన్న చైర్మెన్ గంట నర్సిరెడ్డి ఆకస్మిక మృతి చెందడంతో ఖాళీగా ఉన్న డైరెక్టర్ స్థానంకు మంగళవారం ఎన్నిక నిర్వహించారు. నారాయణరెడ్డి నామినేషన్ మాత్రమే రావడంతో నారాయణరెడ్డి ఎన్నిక ఏకగ్రీవమయింది. ఎన్నికల అధికారి రాంబాయి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ రేగట్టే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం రైతు సంక్షేమం కోసం పాటుపడతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాల సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ శంకర్‌గౌడ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ బత్తుల అనంతరెడ్డి చెరువుగట్టు సర్పంచ్ బాలకృష్ణ, పలువురు అభినందనలు తెలిపారు.

.సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో ఎంఎం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడి కార్యకర్తలకు, రెవెన్యూ సిబ్బందికి, పంచాయతీ రాజ్ సిబ్బందికి, మున్సిపల్ సిబ్బందికి సీపీఆర్ పై శిక్షణ కార్యక్రమం మండల వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ నర్సింహ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎంపీపీ కోలను సునీత వెంకటేష్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కురెళ్ల లింగాస్వామి, తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ , మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌దుర్గారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య



నవతెలంగాణ-మర్రిగూడ

ఐకేపీ, వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయం ముందు ఐకేపీ, వీఓఏలు 30వ రోజు నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడారు. వీఓఏల న్యాయమైన డిమాండ్లను నేరవేర్చాలన్నారు. నిరవధిక సమ్మె 30 వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తక్షణమే స్పందించకుంటే వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ, వీఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, గంట మంజుల, పానుగంటి పద్మ, యాస మానస, అయితగోని విజయ, కడారి యాదమ్మ, సుమలత, సాబినేని కవిత, మల్కిరెడ్డి శోభ, నక్క సిరియాల, పురుషోత్తం, మాదరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లి : ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న గ్రామ సంఘం సహాయకులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మె మంగళవారంతో 30వ రోజుకు చేరింది. నాంపల్లి మండలంలోని వీవోఏలు మండల సమాఖ్య కార్యాలయం ముందు మంగళవారం సమ్మెను యధావిధిగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వీవోఏలు పి. వెంకటమ్మ చంద్రకళ, భవాని, సంతోష, సుజాత, యాదమ్మ, కవిత, జ్యోతి పాల్గొన్నారు.

బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు క్రెడిట్ కేవీఆర్‌దే

- టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్



నవతెలంగాణ-నకిరేకల్

బ్రాహ్మణ వెల్లెంలా ప్రాజెక్టు క్రెడిట్ అంతా భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దేనని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న సమయంలో నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామ పరిధిలో ఎత్తిపోతల పథకం నిర్మించాలని అప్పటి ముఖ్య మంత్రి వైఎస్సార్ ను ఒప్పించి 2007లో శంకుస్థాపన చేయించింది వెంకట్ రెడ్డి అని గుర్తు చేశారు. చిట్యాల మునుగోడు నార్కట్పల్లి రామన్నపేట శాలిగౌరారం కట్టంగూర్ మండలాలలో లక్ష ఎకరాలకు సాగునీరు, 107 గ్రామాలకు తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ ప్రాజెక్టును మొదలు పెట్టారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ప్రాజెక్టుకు సంబంధించిన 80శాతం పనులు పూర్తి చేయించింది కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని వివరించారు. ప్రాజెక్టు క్రెడిట్ అంతా కేవీఆర్‌కు దక్కుతుంటే స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి మాత్రం అంతా తానే చేసినట్లు ప్రచారం చేసుకోవడం విడ్డూరమన్నారు. ప్రాజెక్టులో మోటర్లు ట్రయల్ రన్ చేస్తే సరిపోదని, కాలువలు తవ్వి ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించినప్పుడు సంబరాలు చేసుకోవాలని టిఆర్ఎస్ నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ దైద స్వప్న, నాయకులు ఎండీ. యూసుఫ్, అబ్దుల్ మజీద్ , బీరవోలు ఉపేందర్‌రెడ్డి, చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, పశుపతి, నల్గొండ సాయి, నల్గొండ మహేష్, మధు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలో రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. ఎస్సై ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం.. చౌటపల్లికి చెందిన బాలకృష్ణారెడ్డి(38) చౌటపల్లి నుండి ఎస్సీఎల్ ఫ్యాక్టరీకి బుధవారం మోటార్ సైకిల్‌పై వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో ఎస్సీఎల్ ఫ్యాక్టరీ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో రోడ్డు ప్రక్కన ఉన్న కంపచెట్లలో పడి తలకు బలమైన గాయాలై బాలకృష్ణారెడ్డి అక్కడికక్కడే మృతిచెందినట్టు తెలిపారు. మృతునికి భార్య, పాప, బాబు ఉన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి

హుజూర్‌నగర్: ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్‌లు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని ఎమ్మెల్యే సైదిరెడ్డికి మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఇళ్ల స్థలాలు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కరోనా సమయంలో వారి సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ, బందే రాములు, ఉదయగిరి శ్రీనివాస్ , బెల్లంకొండ శ్రీనివాస్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సీతా, జానకి, లక్ష్మి, శైలజ, సుజాత, మరియమ్మ స్నేహలత, మాలతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలి

- కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి సంబంధిత అధికారులకు పోలీసు శాఖ అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,రాష్ట్ర డీ.జీ.పీ అంజనీకుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున రాష్ట్రాన్ని నకిలీ విత్తన రహిత రాష్ట్రంగా చేయుటకు, ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి సూచించారు. రైతాంగ ప్రయోజనాలను కాపాడటమే పరమావధిగా అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు.కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ తమరి సూచనలు, సలహాలు పాటిస్తూ నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా జిల్లాలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా కఠిన చర్యలు చేపడతామన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో నకిలీ విత్తనాలు లేకుండా చేస్తామని తెలిపారు.ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంతకేశవ్,ఎస్పీ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్, పోలీసు శాఖ అధికారులు డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్లు, రవికుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అల్పాహార వితరణకు దాతలు సహకారం అందించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, రోగుల బంధువులకు ప్రతిరోజు ఉదయం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అల్పాహార వితరణకు దాతలు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ కోశాధికారి రాచకొండ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో వ్యాపారవేత్త ఎల్గూరి రాము మనువడు మొక్షిష్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక సంవత్సరం పాటు రోగులకు అల్పాహార పంపిణీ కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. అందులో భాగంగా 303వ రోజు అల్పాహారం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా సరే తమ పుట్టినరోజు, పెండ్లిరోజు రూ.3వేలు చెల్లించినచో సుమారు 300 మందికి వారి పేరున అల్పాహారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా అయిన తర్వాత ప్రభుత్వ హాస్పిటల్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుండి ఎంతోమంది వైద్య పరీక్షల నిమిత్తం వస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి సూచనలతో అల్పాహార కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు పైడిమర్రి కేశవులు, ఎల్గూరి పాండు, పేరిని వెంకట్‌గౌడ్, కుందూరు నాగిరెడ్డి, వంగవీటి రమేష్, ఎల్గూరి మొక్షిష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



'ఆరోగ్య మహిళ' మహిళలకు వరం

- జిల్లా అధికారి డాక్టర్ కోటచలం

నవతెలంగాణ-అనంతగిరి

ఆరోగ్య మహిళా కార్యక్రమం మహిళలకు వరమని, మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం అన్నారు. మంగళవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. మహిళలకు 57 రకాల పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, ప్రతి మహిళ వినియోగించుకోవాలని కోరారు. గ్రామాలలోని మహిళలకు ఆరోగ్య కార్యకర్తలు ,ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమంపై ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ నిరంజన్, వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ రాగ మౌనిక, రత్న మేరీ, శైలజ మహేష్, సూపర్వైజర్ విజయ్ కుమార్, పీహెచ్‌ఎన్ కళావతి, ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి, శైలజ, మంజుల, రాధా, మహేశ్వరి, గీత, పద్మావతి, రమాదేవి, జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.ఐదు కోట్ల నిధులు మంజూరు

- ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నియోజకవర్గ పరిధిలోని హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం టీయూఎఫ్ఐడీసీ నుండి 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. అందుకుసంబంధించిన జీవో కూడా విడుదలైనట్టు మంగళవారం స్థానికంగా తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకొని గ్రామాలు పట్టణాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం చేస్తూ నిధులు మంజూరు చేస్తున్నట్లు, సీఎం కేసీఆర్‌ను ఒప్పించి నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు.

బీజేపీని ఓడించడమే సీపీఐ(ఎం) లక్ష్యం



- రెండు కోట్లఉద్యోగాలు ఒట్టిమాటలే
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లిసీతారాములు

నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ ఓటమి లక్ష్యంగా సీపీఐ(ఎం) దేశవ్యాప్తంగా పనిచేస్తుందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని సీతారామ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సీపీఐ(ఎం) జిల్లావిస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి బీజేపీ అధికారంలోకొచ్చి 9 ఏండ్లవుతున్నప్పటికీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు.ఇటీవల కర్నాటక రాష్ట్రంలో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ ఆ రాష్ట్ర ప్రజలు తిరస్కరించారన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీని గద్దె దింపడం ఖాయమన్నారు.వచ్చే ఎన్నికలను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయని,ప్రజల మద్దతు కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నాయని, ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నాయని విమర్శించారు.భవిష్యత్‌లో రాష్ట్రంలో రాజకీయాలు వేగంగా మార్పు చేసుకుంటున్నాయని వివరించారు.ప్రజాసమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలు చేస్తుందన్నారు.భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.గ్రామస్థాయిలో ప్రజా సమస్యలను వెలికి తీసి ఉద్యమాలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలుకు నోచుకునే విధంగా లేవని వాటిని ప్రజలకు వివరించి చైతన్యపర్చాలన్నారు.రాష్ట్రంలో కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 100శాతం అమలు చేయాలని, అప్పుడే ప్రజలు ఆదరిస్తారని చెప్పారు.హామీల అమలు కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా ఉద్యమాలతో ద్వారా ఒత్తిడి తీసుకొస్తున్నామని అన్నారు.మోడీ మరోసారి అధికారంలోకి వస్తే ప్రజాసంపద పూర్తిగా లూటీ కావడం ఖాయమన్నారు.ఒకే దేశం,ఒకే మతం,ఒకే పార్టీ విధానాన్ని అమలు చేయాలని మోడీ ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు.ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్దిపొందాలని బీజేపీ చూస్తుందన్నారు.దేశంలో మోడీ, అమిత్‌షా,ఆదాని,అంబానీ, ఆర్ఎస్ఎస్‌తో త్రిబుల్ ఇంజన్ పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు.చాయ్ వాలా దేశాన్ని అమ్మేస్తున్నాడని ఇప్పటికైనా ప్రజలు అప్రమత్తం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు.9 ఏండ్లకాలంలో ఆర్థికంగా దేశం వెనుకబడిపోయిందని, అప్పుల దేశంగా మారిపోయిందని వాపోయారు.మోడీకి సన్నిహితంగా ఉండే పార్టీలన్నీ ఇప్పుడు మోడీ విధానాలను నచ్చక దూరమవుతున్నాయని స్పష్టం చేశారు. మోడీని గద్దె దించే లక్ష్యంతో కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయని, అందులో భాగంగానే ఆయా ప్రాంతీయ పార్టీలను కలుపుకొని ముందుకు సాగుతున్నామన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లులక్ష్మీ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, నగారపు పాండు, కోటగోపి,చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

25నుండి 27వ తేదీల వరకు...

సూర్యాపేటలో రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్‌పోటీలు



నవతెలంగాణ-సూర్యాపేట

మరోమారు క్రీడలకు వేదిక కానుంది.ఈ నెల 25 నుండి 27వరకు సూర్యాపేట వేదికగా రాష్ట్ర స్థాయి యూత్ చాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు.క్రీడలకు అధిక ప్రాధాన్యత నిస్తూ జాతీయ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సాహం కల్పిస్తారని పేరు గడించిన రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మూడు రోజుల పాటు జరుగు ఛాంపియన్ షిప్‌పోటీలకు ఆతిథ్యం అందించనున్నారు.వసతి, బోజనాది సౌకర్యాలను సొంత ఖర్చులతో ఏర్పాటు చేయనున్నట్టు ఆయన ప్రకటించారు.రాష్ట్రం నలుమూలల నుండి 40 జట్లు ఈ పోటీలలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అందుకు అనువైన మైదానాలు ఏర్పాట్ల కోసం మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు,రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలికసదుపాయాల కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్‌రెడ్డి మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంతో పాటు సూర్యాపేట శివారులోని లయోలా పాఠశాల మైదానాన్ని పరిశీలించారు. అండర్ 16 విభాగం లో జరిగే ఈ పోటీలకు బాల బాలికలతో సహ మొత్తం ప్రతినిధులు 600 మంది వరకు హాజరవుతారని, వారికి ఇబ్బందులు కలుగకుండా బోజనాల నుండి వసతి దాకా మంత్రి ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం మీద మరోమారు సూర్యాపేట ఆతిథ్యంగా ఆటల సందడి ఏర్పడబోతుంది.మొదటి నుండి క్రీడా ప్రేమికుడుగా పేరొందిన మంత్రి శాసనసభ్యుడిగా ఎన్నికయిన రోజునుండి గ్రామీణం నుండి మొదలు కొని జాతీయ స్థాయి వరకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించిన విషయం విధితమే. జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకొని సకల సౌకర్యాలతో నిర్వహించిన విషయం తెలిసిందే.అందుకు కొనసాగింపుగా ఈ నెల 25 నుండి 27వరకు సూర్యాపేట కేంద్రంగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్‌పోటీలు మరోమారు క్రీడాభిమానులకు వినోదాన్ని పంచనుంది. బాస్కెట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల నిర్వహణ పై క్యాంప్ కార్యాలయంలో మంత్రితో రాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు రావుల శ్రీధర్‌రెడ్డి చర్చించారు.



క్రీడా ప్రేమికుడు మంత్రి జగదీశ్‌రెడ్డి

ఫారూఖ్, జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

తాము అడిగిన వెంటనే రాష్ట్ర స్థాయిలో ఇంత పెద్ద బాస్కెట్‌బాల్ ఈవెంట్‌ను నిర్వహించడానికి ముందుకు వచ్చి,అన్ని తానై నడిపిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి అసలైన క్రీడాభిమానిగా,నాయకునిగా నిలిచారు.మంత్రి చొరవతో బాస్కెట్‌బాల్ క్రీడకు ఆదరణ లభించడం ఖాయం.మంత్రికి అసోసియేషన్ తరుపున, క్రీడాకారుల తరుపున కృతజ్ఞతలు.

కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న వర్ధంతి



నవతెలంగాణ-తుంగతుర్తి

భూమికోసం, భుక్తి కోసం, కుల వర్గాల విమోచన కోసం సామాజిక తెలంగాణ రావాలని ఆశయ సాధన కోసం మారోజు వీరన్న పోరాటం చేశారని బహుజన విప్లవ నాయకురాలు మారోజు దిశ, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు అన్నారు.మంగళవారం మండలపరిధిలోని కరివిరాల, కొత్తగూడెం గ్రామాల్లో మారోజు వీరన్న విగ్రహం వద్ద 24వ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి పూలమాలలేసి, మౌనం పాటించి, ఘనంగా జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక తెలంగాణ ఆవిష్కరణ అవసరం ఉన్నదని ఆనాడే తేల్చేసిన మహానీయుడు వీరన్నారు.చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని తెలియజేసిన మేధావి అన్నారు.ఆయన అడుగుజాడల్లో యువత నడిచినప్పుడే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన విప్లవ నాయకులు, స్థానిక సర్పంచ్ విజయ్, వైస్ఎంపీపీ శ్రీశైలంయాదవ్, వెంకన్న, లింగయ్య,పూసపెల్లి భిక్షం, సింహాద్రియాదవ్, ఏపూరియాకయ్య, ఫత్తేపురం విజయ్, వివిధ సంఘాల నాయకులు, దాసరి శ్రీనివాస్, మంగళపల్లి నాగరాజు, చంటి కొమ్ము కృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : అస్థిత్వ ఆత్మగౌరవ పోరాటాల సిద్ధాంతకర్త మారోజు వీరన్న 24వ వర్ధంతిని పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో తిరుమలగిరి క్రాస్‌రోడ్‌లో,కొత్తగూడెంలో వీరన్న స్తూపం దగ్గర నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ భారతదేశంలో కొనసాగుతున్న నిచ్చెన మెట్ల సామాజిక కులవ్యవస్థపై తిరుగుబాటు చేసి కుల నిర్మూలన జరగకుండా, వర్గ ఐక్యత సాధ్యం కాదని వీరన్న చెప్పారని వివరించారు.దేశంలో విప్లవం విజయవంతం కాకపోవడానికి ఫూలే, అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్లకుండా సాధ్యం కాదని తెలిపారన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి ఊది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని తెలంగాణలో సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని ఆయన పోరాడేవారని గుర్తు చేశారు.ఆయన ఆశయం నెరవేరాలంటే దళిత బహుజనులక్ష్యమై రాజ్యాధికార పోరాటంలో ముందుకు వచ్చి సామాజిక సమతల్లేని మానవ ప్రపంచాన్ని నిర్మాణం చేసుకున్నప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో.వీరన్న కూతురు మారోజు దిశ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు,మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్నమాదిగ,జంబు దీవ జన సమితి రాష్ట్ర కన్వీనర్‌ఫత్తేపురం యాదగిరి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడెం లింగయ్య, సీపీఐ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ ఎల్లాంల యాదగిరి,మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్‌పీ జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీనుమాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ ఎంఎస్‌పీ మండల నాయకులు మల్కాపురి రాంబాబు,బీసీ సంక్షేమ సంఘం నాయకులు బ్రహ్మం,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటకలెక్టరేట్: మారోజు వీరన్న స్ఫూర్తితో మట్టిని తొలుచుకొని విప్లవాలు లేస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు.మంగళవారం మారోజు వీరన్న 24వ వర్థంతి సందర్భంగా సూర్యాపేట జిల్లాకేంద్రంలోని విక్రమ్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవాల పురిటిగడ్డ, పోరువిత్తనాల మట్టినేల,కర్విరాల కొత్తగూడెంలో ఒక నిరుపేద కుటుంబంలో మారోజు వీరన్న జన్మించారన్నారు.చిన్నతనం నుండే ప్రతి విషయాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తూ, ఉన్నత చదువులు చదివి, విద్యార్థి లోకాన్ని ప్రగతిశీల భావాల వైపు మళ్లించడంలో ముందున్నాడని గుర్తుచేశారు.ఉద్యమాలు నిర్మించి, భారత విముక్తి పోరాటాలలో తన నిర్ణయం విస్పష్టంగా ప్రకటించి, ఆ నిర్ణయం అమలు కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు.ఈక్రమంలో మారోజు వీరన్నను ఆనాటి సర్కార్ బూటకపు ఎదురు కాల్పుల పేర బలిగొందన్నారు.మారోజు కలలు గన్న ఆ రోజు కోసం విప్లవ ఉద్యమాలు బలోపేతం చేయడం మన కర్తవ్యం. ఆయన ఆశయాలను కొనసాగి ద్దామన్నారు.అందుకు నిరంతరం పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, వేర్పుల లక్ష్మయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి భూక్యా రాంజీ, పీవైఎల్ జిల్లా నాయకులు వీరబాబు,సునీల్, పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి, సుధాకర్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.





జిల్లా గ్రంథాలయంలో ఇకపై స్నాక్స్‌తో పాటు మధ్యాహ్న భోజనం

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

పోటీ పరీక్షల కోసం జిల్లా గ్రంధాలయానికి వచ్చే విద్యార్థి, యువతకు స్నాక్స్‌తో పాటు సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రకటించారు.మంగళవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.పోటీ పరీక్షలకు సన్నద్ధమౌతున్న యువతీ యువకులతో ఆయన మాటమంతి సాగించారు.1980 నుండి 1985 వరకుగ్రంథాలయంలోని స్వీయ అనుభవాలను మంత్రి జగదీశ్‌రెడ్డి వెల్లడిస్తుంటే వారు శ్రద్ధగా ఆలకించారు.వేసవి తాపం నుండి రక్షణగా ఉండేలా కూలర్లు తదితర ఏర్పాట్లు చేయాలంటూ అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఆధునిక పరజ్ఞానంతో కూడిన గ్రంథాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు.స్వయంఉపాధిపై మహిళలు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.అందుకు అవసమైన ఓరియంటేషన్ శిక్షణకు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.విద్య, ఉపాధి కోసమని, ఉద్యోగం కోసం కాకూడదని ఆయన విద్యార్థి యువతకు హితవు పలికారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీ పడాలని అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగమే పరమావధి కాకూడదని మంత్రి వారికి ఉద్బోధించారు. తాను గ్రంథాలయంలో ఉద్యోగం కోసం ఏనాడూ చదువలేదని, విజ్ఞానం కోసమే చదివానన్నారు.పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న యువతీ యువకులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన మంత్రి, వారికి కావాల్సిన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్లు భరత్‌మహాజన్, జహీర్, కుంభం రాజేందర్, మడిపల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



19న బీఆర్ఎస్ మండలనాయకుల ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల, మున్సిపల్ నాయకుల సమీక్షా సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 19న బీఆర్ఎస్ మండల, మున్సిపల్ ఆత్మీయ సమావేశం, బైక్‌ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.మండలం, మున్సిపాలిటీలోని అన్ని బూతుల్లోనూ బీఆర్ఎస్‌ను బలోపేతం చేసి పార్టీ చేపట్టిన సంక్షేమపథకాలను గడపగడపకు తెలియజేసి బూత్‌ల వారీగా పటిష్టం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత సురేందర్‌రావు,మున్సిపాలిటీ అధ్యక్షులు తిరుమని యాదగిరి,బీఆర్ఎస్ జిల్లా నాయకులు దుపటి రవీందర్,పీఏసీఎస్‌చైర్మెన్ పాలెపు చంద్ర శేఖర్,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్,ఎంపీటీసీ ప్రవీణ్, పొన్న సమతా వెంకన్న,సంకెపల్లి నరోత్తంరెడ్డి,దుంపలకృష్ణారెడ్డి, తొండ సర్పంచ్ శాతవాహన్‌రావు, 4వార్డు కౌన్సిలర్ బత్తుల శ్రీను,13 వార్డు కౌన్సిలర్ ఫత్తేపురం సరిత,మహేశ్వరం సందీప్ జైరామ్,15 వార్డు గిలకత్తుల ప్రియలత రాముగౌడ్,కన్నెబోయిన లక్ష్మయ్య,దాచేపల్లి వెంకన్న,కుదురుపాక రాములు, వాసిరెడ్డిగోపాల్‌రెడ్డి, నాని, గొలుసుల మల్లయ్య పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు.ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు 40 అడ్మిషన్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు.పూర్తి వివరాలకు www.tsmodelschools.com అనే వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి ఫీజు లేదని, ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు తేదీ 16/05/2023 నుండి 25/05/2023 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



యూత్ డిక్లరేషన్ కొనసాగింపుగా రాజీవ్‌గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీ

- డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్

సూర్యాపేట: హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ కు కొనసాగింపుగానే రాజీవ్‌గాంధీ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నామని డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ లాంఛింగ్, బ్రోచర్‌ను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి మూడు బహుమతులు ఉంటాయని ల్యాప్‌టాప్,స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లెట్, స్మార్ట్‌వాచ్, ఇయర్‌ప్యాడ్స్, హార్డ్ డ్రైవ్, పవర్ బ్యాంకులు బహుమతులు ప్రతి నియోజకవర్గంలోని మహిళా టాపర్లకు ఎలక్ట్రిక్ స్కూటీ అందజేయడం జరుగుతుందని వివరించారు.జూన్ 2న రాజీవ్‌గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్ ఉంటుందని తెలిపారు.ఇందులో విద్యార్థులు, యువత పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు యండి అంజాద్‌అలీ,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి నాగుల వాసు, చెరుకు రాము, కాంగ్రెస్‌జిల్లా సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగెళ్ల కర్నాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లాసోషల్ మీడియా కోఆర్డినేటర్ యలగందుల సాయినేత తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
బుధవారం 17 మే 2022



రూరల్ ఎస్సై దిలీప్‌కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరిరూరల్‌లో సబ్ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన దిలీప్‌కుమార్‌ను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కూనూర్ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్, ఆ పార్టీ జిల్లా నాయకులు పుట్ట వీరేశంయాదవ్,మండల యూత్ అధ్యక్షుడు నాగేం ద్రబాబు,మాజీ వార్డు సభ్యులు దొమ్మటి నర్సిం హులు, నుచు రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.



తలసానిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఇటీవల టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబీర్ల ఐలయ్య తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని యాదవసంఘం జిల్లా నాయకులు సిరమైన వెంకటేష్‌యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని శారాజీపేట గ్రామంలో ఆయన మాట్లాడారు.బీర్ల ఐలయ్య ఉద్యమంలో నీ పాత్ర ఎంత ఉందో చెప్పాలన్నారు.రేవంత్‌రెడ్డికి, చంద్రబాబునాయుడుకి నువ్వు తొత్తులాగా పనిచేస్తున్నావన్నారు.యాదవులపై మాట్లాడే నైతికహక్కు నీకు లేదన్నారు. నియోజకవర్గంలో గొల్ల కురుమల గురించి మాట్లాడే నైతికవిలువలు కోల్పోయావన్నారు.





వికలాంగులకు మూడుచక్రాల వాహనాలు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన లందగిరి అంజయ్య వికలాంగ కుమార్తెలయిన రేణుక, సంధ్యలకు రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా ఏర్పాటుచేసిన బ్యాటరీతో నడిచే మూడుచక్రాలవాహనాలను మంగళవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ పి.శ్యామ్‌సుందర్‌రెడ్డి రేణుక, సంధ్యలకు అందజేశారు.



సుందరయ్య కాలనీలో మురుగుకాల్వలు నిర్మించాలి

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని సుందరయ్య కాలనీలో మురికి కాలువలు లేక మురుగునీరు వీధుల్లో పారి దుర్వాసన వస్తుందని, కాలనీలో వెంటనే మురికి కాల్వల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కుంటున్న సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీగా ఏర్పడి ఐదేండ్లు కావస్తున్నా అధికారులు కాలనీని పట్టించుకోకుండా వివక్ష చూపుతున్నారన్నారు.కాలనీలో నేటికీ సీసీ రోడ్లు, మురికి కాల్వలు నిర్మించడం లేదన్నారు.మురికి నీరంతా వీధుల్లో పారుతుండడంతో దుర్వాసనతో పాటు దోమలు పెరిగి ప్రజలు రోగాల భారిన పడుతున్నారన్నారు.బజార్ల వెంట పిచ్చి మొక్కలు పెరిగి కాలనీ అంతా అపరిశు భ్రంగా తయారవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్నువిడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష మంగళవారం నాటికి 280వ రోజుకు చేరింది దీక్షకు ఉపాసర్పంచ్ గంజిపాండు, చల్లురిచిన్నపోచయ్య, కలకుట్లకొమురయ్య, కొండంనర్సింహులు, కొమ్మగానిశాంతయ్య, కటకంనగేష్, గోలికిరన్ ఎలగందులశ్రీనివస్ బిర్రువెంకటేశం కటకంప్రశాంత్,కటకంగణేష్, బల్లనరహరి ,కుందనపల్లిరాజు గణపురం నర్సింహులు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుకపెంటయ్యగౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు, తదితరులు పాల్గొన్నారు.



ఓబీసీ మోర్చా సమ్మేళనం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

హైదరాబాదులో నాగోల్ శుభంగార్డెన్ లో ఈనెల 18న నిర్వహించనున్న ఓబీసీ మోర్చా సమ్మేళనం విజయవంతం చేయాలని ఓబీసీ మోర్చా యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య కోరారు. మంగళవారం మోత్కూర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 52 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉంటూ దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవిస్తున్నారన్నారు.రాజ్యాధికారం దక్కినప్పుడే అభివృద్ధి చెందుతారని, అందుకోసం ఓబీసీ సమస్యలపై ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న సమ్మేళనంలో అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ముత్తినేని తిరుమలేష్, బీజేపీ మున్సిపల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన కృష్ణ, సురేష్‌చారి పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతి ఉన్న పాఠశాలలలోనే విద్యను అభ్యసించేలా చూడాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం, మండలంలో గ్రామాలలో, ప్రభుత్వ అనుమాతులు ఉన్న పాఠశాలలలోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని ఆలేరు మండల విద్యాధికారి జంగిటి కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు గమనించి, ప్రభుత్వ అనుమాతులు ఉన్న విద్యాసంస్థలలో చేర్పించిన విద్యార్థులకు మాత్రమే విద్యాశాఖ నుంచి సహాయ సహకారాలు అందుతాయన్నారు.గుర్తింపు లేని పాఠశాలల్లో మీ పిల్లలను, తల్లిదండ్రులు చేర్చకూడదని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఆలేరు పట్టణంలో ఎవరెస్టు పాఠశాల, జయంజే, శ్రీ రామకృష్ణ, ఏకశిలా, ప్రగతి, విశ్వభారతి, లివింగ్ ట్రీ ఎడ్యుకేషన్,విద్యాలయాలకు,ప్రతిభ కులనుపాక పాఠశాలలకు 2023-24 సంవత్సరానికిగాను ప్రభుత్వఅనుమతులు ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఉపరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలు నడుపుతున్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

యువజాతరగా సీఎం కప్ క్రీడాపోటీలు



- తెలంగాణ రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మెన్ ఆంజనేయగౌడ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాకేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో భువనగిరి మండల సీఎం కప్-2023 క్రీడా పోటీలకు మంగళవారం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయగౌడ్, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనా చర్యల ఫలితంగా దశాబ్దకాలం లోపే తెలంగాణ నైపుణ్యాల నేలగా మారిపోయిందన్నారు.క్రీడా ప్రాంగణంలో ఎంఎల్‌ఏ పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి కాసేపు వాలీబాల్, కబడ్డీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. రాష్ట్రంలో సీఎం కప్-2023 క్రీడా పోటీలు యువజాతర్లుగా మారాయని ఆనందం వ్యక్తం చేశారు. సాగు, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో కేసీఆర్ ప్రభుత్వం స్వల్ప కాలంలో సాధించిన ప్రగతి, ప్రతి కుటుంబానికి ఆసరాగా మారి ఆత్మ విశ్వాసం పెరిగేలా చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, డీవైఎస్‌ఓ ధనంజనేయులు, జెడ్పీ సీఈఓ సీహెచ్.కృష్ణారెడ్డి, మున్సిపల్‌చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మెన్ చింతల కృష్ణయ్య,ఎంపీపీ నరాల నిర్మలవెంకటస్వామి, జెడ్పీటీసీ సుబ్బురు బీరుమల్లయ్య, వైస్ ఎంపీపీఏనుగు సంజీవరెడ్డి, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఎంపీఓ అనురాధ, బీఆర్ఎస్ నాయకులు సిరబోయిన వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

అడ్డగూడూర్ : గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ పోటీలను ప్రవేశపెట్టారని సీఎం కప్ మండల క్రీడోత్సవాల చైర్మెన్ ఎంపీపీ అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, కన్వీనర్ ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పట్టణ, మండలస్థాయి క్రీడాపోటీలను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ భిక్షమయ్యగౌడ్, చౌళ్ల రామారం సర్పంచ్ నిమ్మనగోటి జోజి, చిర్రాగూడూర్ సర్పంచ్ పరమేష్‌గౌడ్, కోటమర్తి సర్పంచ్ బాలు, గట్టుసింగారం సర్పంచ్ సత్తయ్య , ఎంపీటీసీ పెండ్యాల భారతమ్మ, ఎంపీఓ ప్రేమలత, పీఈటీలు, ఉష , నరేష్, నరేందర్ పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: నియోజకవర్గ క్రీడాకారులు సీఎం కప్పు సాధించే దిశగా ఆటలు ఆడాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల గ్రామంలోని గురుకుల పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు.కబడ్డీ,కోకో,వాలీబాల్,అథ్లెటిక్స్(100 మీటర్, 400మీటర్),ఫుట్‌బాల్ క్రీడలలో పోటీలు ఉంటాయన్నారు.మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రతి విభాగంలో 15 నుండి 36 ఏండ్లు ఉన్న వారు మాత్రమే పాల్గొనాలన్నారు.గ్రామీణస్థాయిలో క్రీడాకారులను



వెలికితీసి మండలస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను 24,25,26వ తేదీల్లో జిల్లాస్థాయిలో అవకాశం కలిపిస్తారన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు 27,28,29వ తేదీలలో రాష్ట్రస్థాయి క్రీడాలో అవకాశం కనిపిస్తారన్నారు.రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు సీఎం కప్ అందజేస్తారాన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి,పీఏసీఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి,సర్పంచ్ కట్టల భిక్షపతి,ఎంపీటీసీ ఈసం యాదయ్య,నర్రి పావనినర్సింహ, తహసీల్దార్ శ్రీనివాసరాజ్,ఎంపీడీవో రాములు, నాయకులు కత్తుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆలేరు క్రీడా మైదానంలో సీఎం కప్పు పోటీలో భాగంగా వాలీబాల్,కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీలను ఎంపీపీ గంధమల్ల అశోక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు అనంతరం ఆటలు నిర్వహించగా వాలీబాల్ విభాగంలో ప్రథమ సారాజిపేట గ్రామం ద్వితీయ గొలనుకొండ కబడి విభాగంలో ప్రథమ బహుమతి గొలనుకొండ ద్వితీయ బహుమతి, సారాజిపేట ఫుట్బాల్ విభాగంలో గుండ్ల గూడ గ్రామాలు గెలుపొందారు.వీరు ఈనెల 24 నుండి భువనగిరిలోజరిగే జిల్లా పోటీల్లో పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్‌రావు, ఎంపీఓ సలీం, తహసీల్దార్ రామకృష్ణ, శారాజిపేట డాక్టర్ నవీన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూలనాగయ్య,ఉపాధ్యాయులు మురళి,లింగయ్య, జోసఫ్,ప్రభ, లావణ్య, చంద్రమౌళి,కృష్ణ, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : గ్రామీణ స్థాయి నుంచే యువ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ - 2023లో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, జెడ్పీటీసీ కోట పుష్పలత. వైస్ఎంపీపీ పాక వెంకటేష్‌యాదవ్, వైస్ చైర్మెన్ బాత్క లింగస్వామి , పి.ఏ.సి.ఎస్. చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి , మండల ప్రత్యేక అధికారి విద్యాసాగర్, తహసీల్దార్ వీరబాయి, ఎంపీడీఓ బాలశంకర్, ఎస్ఐ విక్రమ్‌రెడ్డి, కౌన్సిలర్లు పెద్దలచక్రపాణి,కర్నాటి రవీందర్, గుండు మధు, సామలమల్లారెడ్డి, దేవరాయకుమార్, మున్సిపల్ సిబ్బంది, ఎంపీడీఓ సిబ్బంది, మండల స్థాయి క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : యాదగిరిగుట్ట మండలం వంగపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, జెడ్పీటీసీ తోటకూర అనురాధ, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలో ముస్కు మధుసూదన్‌రెడ్డి వ్యాయామ కళాశాలలో ఏర్పాటుచేసిన మండలస్థాయి సీఎం కప్ క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఆనందపరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు చేపట్టి గ్రామగ్రామాన కిందిస్థాయి వరకు ప్రభుత్వ ఫలాలు అందిస్తుందన్నారు. తాను సొంతంగా క్రీడాకారులకు కిట్లు, క్రీడాదుస్తులు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ ఆలె నాగరాజు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు దండ అరుణ్‌కుమార్, బత్తుల స్వామిగౌడ్, ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మోత్కూరు: గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చేందుకు గ్రామీణ క్రీడా పోటీలు ఎంతో దోహదం చేస్తాయని మోత్కూరు ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొణతం యాకూబ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి మండల ప్రత్యేక అధికారి యాదయ్య, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ షేక్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎస్సై ఎ.శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు పానుగుల్ల విష్ణు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, జూనియర్ అసిస్టెంట్ ఆర్.ప్రభాకర్‌రెడ్డి, పీడీ ఎం.రాంరెడ్డి, పీఈటీలు సీహెచ్.యాదయ్య, ధనలక్ష్మి, రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరుటౌన్: క్రీడలతో శారీరక ధృఢత్వం, మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ గంధమల్ల అశోక్, పురపాలక సంఘం వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్ అన్నారు.ఆలేరు పట్టణంలో మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆవరణలో, సీఎం కప్పు పోటీలో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో,ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడలను క్రీడల ఆర్గనైజింగ్ సెక్రెటరీ పూలనాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇ క్రీడలలో ఆలేరు మండలంలోని వివిధ గ్రామాల నుండి, సుమారు 150 మంది క్రీడాకారులు హాజరై క్రీడాపోటీలలో పాల్గొన్నారు.పోటీలలో వాలీబాల్ విభాగంలో ప్రథమశ్రేణి శారాజీపేట, ద్వితీయ శ్రేణి గొలనుకొండ, కబాడీ విభాగంలో ప్రథమశ్రేణి గొలనుకొండ, ద్వితీయ శ్రేణి శారాజీపేట,ఫుట్‌బాల్ విభాగంలో గుల్లేగూడెం గెలుపొందారు.గెలుపొందిన క్రీడాకారులు 24 వ తేదీ నుండి భువనగిరిలో జరిగే జిల్లా స్థాయి క్రీడాపోటీలలో పాల్గొంటారు.సభా అధ్యక్షులుగా ఎంపీఓ ఎంఏ సలీం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో జ్ఞానప్రకాష్, మున్సిపల్ కమిషనర్ పి.చక్రపాణి, వెటర్నరీ డాక్టర్ నవీన్,రవీందర్‌నాయక్,హెచ్ఎం కొల్లూరు, వ్యాయామ ఉపాధ్యాయులు మురళి, లింగయ్య, మదాని జోసెఫ్, ప్రభ, లావణ్య, పూసలోజి కృష్ణ, ఆలేటి చంద్రమౌళి, ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కరోనా సమయంలోనూ ఆగని సంక్షేమ పథకాలు



- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కరోనా కష్టసమయంలోనూ సంక్షేమపథకాలను ఆపలేదని ప్రభుత్వ విప్ గొంగిడిసునీతమహేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని వంగపల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయసమ్మేళనంలో ఆమె మాట్లాడారు.గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసి 14 ఏండ్ల పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ ఉంటేనే మన బతుకులు బాగుపడతాయన్నారు.అన్ని కులవృత్తుల వారికి సంక్షేమ పథకాలు తీసుకొచ్చి పుట్టిన నుండి గిట్టే వరకు ఏదో రక రకంగా ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా గడపగడపకు సాయం అందించింది మన బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు.ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనం ద్వారా కార్యకర్తలు సమన్వయ లోపం సర్దిద్దుకోవాలన్నారు. చిన్నచిన్న పొరపచ్చులను సరిచేసుకోవాలని సూచించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి గడపకు చేరవేయాలని తెలిపారు.గొంగిడి దంపతులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్నారని కొనియాడారు.ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఇద్దరు అందుబాటులో ఉండి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు.పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని కోసం ఇబ్బంది పడుతున్న సమయంలో మన రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలలో సచివాలయం కట్టిన ఘనత సీఎంకేసీఆర్‌కే దక్కుతుందన్నారు.డీసీసీబీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశానుసారం ఆత్మీయ సమ్మేళనాలు ఒక పండుగలా జరుపుకుంటున్నామని తెలిపారు.60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో రైతు గురించి ఆలోచించింది ఏమీ లేదన్నారు.లోఓల్టేజీ కరెంటుతో మోటర్లు కాలిపోయేవని,ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవన్నారు. కళ్ళు లేని కబోదులు కాంగ్రెస్‌వాళ్లని, బీజేపీ వాళ్లకు ఈ సంక్షేమ పథకాలు కనిపిస్తలేవా అని ప్రశ్నించారు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్: రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు.మంగళవారం చౌటుప్పల్ మండలపరిధిలోని దామెర గ్రామంలోని బాలాజీ గార్డెన్‌లో చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు సంబంధించిన 94 మంది లబ్దిదారులకు ఆయన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేసి మాట్లాడారు.సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కృషిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, నారాయణపురం ఎంపీపీ గుత్తాఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతివెంకటేశ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మెన్లు చింతల దామోదర్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, ఎంపీటీసీ సుర్గు రాజమ్మ, కౌన్సిలర్ ఆలె నాగరాజు, తహసీల్దార్లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



సబ్బండవర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని, ఆయా వర్గాలు ఆర్థిక అభివృద్ధి,పురోగతి సాధించేందుకు, తగిన విధంగా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తుందని, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ అన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోనే నాగోల్ వద్ద, గౌడ హాస్టల్ నూతన భవన ప్రారంభోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు.ఈ సమావేశంలో కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, స్వామిగౌడ్, సంఘం రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు



భువనగిరిరూరల్ : జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ ఆవరణలో స్వయం ఉత్పత్తుల కేంద్రం వద్ద చలివేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి వివిధ పనుల మీద కార్యాలయం వచ్చే ప్రజల దహర్తి తీర్చడం కోసం ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఆర్‌డీఓ నాగిరెడ్డి, డీపీఓ సునంద, ఉద్యమ శాఖ అధికారి అన్నపూర్ణ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

బండిసంజయ్‌కు సన్మానం



ఆలేరుటౌన్ : హైదరాబాద్ నాగోల్‌లోని శుభంగార్డెన్‌లో ఈ నెల 18వ తేదిన జరిగే రాష్ట్ర స్థాయి బీజేపీ ఓబీసీ మెర్చా ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కు, భువనగిరి మాజీ ఎంపీ బూరనర్సయ్యగౌడ్,ఓబీసీ మెర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్‌రాజ్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో ఘనంగా సంజయ్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో నందానందివాకర్, సంజయ్ గాన్రె, చింతల సురేందర్‌యాదవ్, గంధమల్ల ఆనంద్‌గౌడ్, ప్యారసాని వెంకటేష్, లింగాల హరిగౌడ్, శరత్‌కుమార్, శంకరోల్ల రవిశంకర్, ప్రతిభ, గంగాపల్లి రీతు, రాజేశ్వరి, బుర్ర నవీన్‌గౌడ్, కూరెళ్ళ రాజు, సుదగానిఉదయ్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి ఎదగాలని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల చైర్మెన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణకేంద్రంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలోని డిగ్రీ మూడో సంవత్సరం విద్యార్థులకు రెండు, ఒకటవ సంవత్సరాల డిగ్రీ విద్యార్థులు ఫెయిర్‌వెల్‌డే నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి.మహాత్మాగాంధీ యూనివర్శిటీ నల్లగొండ ప్రకటించిన సెమిస్టర్ ఫలితాల్లో 10/10 ఎస్‌జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చెన్నగాని అంజనేయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

త్రిపురారం: ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని త్రిపురారం ఎస్సై శోభన్‌బాబు అన్నారు. త్రిపురారం మండల కేంద్రంలోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వ్యాపారస్తులతో ఎస్ఐ శోభన్‌బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు అందరూ సహాయ సహకారాలతో మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు ఉండటవల్ల వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఎవరైనా రాత్రి వేళల్లో దొంగతనాలకు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినట్టు అయితే సీసీ కెమెరాలు ద్వారా వెంటనే చర్యలు తీసుకోగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక వ్యాపారస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌కు వీడ్కోలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

గత ఐదు సంవత్సరాలుగా నాగార్జునసాగర్ డ్యాం పై పశుల ఆంజనేయులు ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవలే హైదరాబాద్ అసెంబ్లీకి బదిలీపై వెళ్తున్న సందర్భంగా నాగార్జునసాగర్ కృష్ణక్లబ్ సభ్యులు, తోటి క్రీడాకారులు మంగళవారం ఆయనను ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి సాగర్ సర్కిల్ సీఐ బిసన్న, స్థానిక ఎస్ఐ సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బదిలీపై వెళ్తున్న తోటి క్రీడాకారుడిని ఈ విధముగా సన్మానించడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణ క్లబ్ అధ్యక్షులు అలిబాబా, కార్యదర్శి తాజుద్దీన్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు సత్యనారాయణ,శ్రీనివాస్ లక్ష్మణ్, జావిద్ పాషా,నాగూర్ తదితరులున్నారు.

శిలాఫలకంపై పేరు లేదని ఆవేదన

నాగార్జునసాగర్:నందికొండ మున్సిపాలిటీ 9 కోట్ల వ్యయంతో నిర్మించిన అంతర్గత రోడ్ల ప్రారంభోత్సవంలో ఏర్పాటు చేసిన శిలాఫలకంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన 3వ వార్డు గిరిజ మహిళ కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ పేరును చేర్చక పోవడంపై ఆమె మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తను దళిత, గిరిజన మహిళ కాబట్టే తన పేరు శిలా ఫలకంపై రాయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై త్వరలోనే ఎస్సీ కమి షన్, జిల్లా కలెక్టర్, పార్టీ హై కమాండ్‌కు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

గాయత్రి మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ మండలం నర్సింగ్ బట్ల గ్రామంలో అక్రమంగా పర్యావరణానికి వ్యతిరేకంగా గాయత్రి మైనింగ్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం గాయత్రి మైనింగ్‌కు ఇచ్చిన భూములను పరిశీలించి అక్కడ ధర్నా నిర్వహిస్తున్న రైతులకు మంగళవారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ పచ్చటి పొలాల మధ్య మరొక పక్క రెండు గ్రామాలకు సాగునీరు అందించే గంగాదేవి చెరువు పక్కన ఇలాంటి మైనింగ్ పర్మిషన్ ఇస్తే ఆ చెరువు ధ్వంసం అవుతుందని, ఆ చెరువు మీద ఆధారపడ్డ మత్స్య కార్మికులు వీధిన పడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శి లు ఎల్ శ్రావణ్ కుమార్, బలుగూరి నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, నర్సింగ్ బట్ల గ్రామ ప్రజలు చామకూరి మహేష్, కాసార లింగస్వామి, ముక్కామలయాదయ్య, మాజీ సర్పంచ్పగ పగడాలకాంతయ్య, పాల్గొన్నారు.

ఆచారం పేరిట బాలికలపై వివక్ష

నూతనకల్:ఆచార సంప్రదాయాల పేరిట బాలికలపై వివక్ష చూపకూడదని ఎంవీ ఫౌండేషన్ మండల బాధ్యులు చిప్పలపల్లిరవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్లసింగారం ఐసీడీఎస్ కేంద్రం4లో ఐసిడిఎస్ ఎంవీ ఫౌండేషన్ కిషోర బాలికల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ అందరూ సమానంగా అందుకోవాలన్నారు.బాలికలు స్వేచ్ఛగా నవ్వకూడదని,బాలురు ఏడవ కూడదన్న ఆంక్షలు విధించడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీటీచర్ పి.ఇందిరా, కిశోర బాలికల ప్రతినిధులు ముదిగొండ నిఖిత,నందిని,మరికంటి ఝాన్సీ రాణి,సీత పూజిత మరికంటి వెన్నెల,బొడ్డు నందిని పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పర్యవేక్షణ: ఎమ్మెల్యే

నల్లగొండకలెక్టరేట్ : నల్లగొండ గడియారం సెంటర్ నుండి పెద్దబండ వరకు రోడ్డు వెడల్పు సుందరీకరణ పనులను వివిధ శాఖల అధికారులు, నాయకులతో కలిసి మంగళవారం పర్యవేక్షించారు.త్వరలో పట్టణంలో కేటీఆర్ పర్యటించనున్నందున గడియారం సెంటర్ లో రోడ్డు వెడల్పుపనులను పరిశీలించి మున్సిపల్,ఆర్అండ్‌బీ అధికారులకు పలు సూచనలు చేశారు.శ్రీకాంతాచారి,పూలే విగ్రహాల వద్ద బ్యూటిఫికేషన్ బస్టాండ్ వద్ద సుభాష్ చంద్రబోస్ విగ్రహం సుందరీకరణ పనులను పర్యవేక్షించారు.ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను వెంటనే పూర్తిగా తీసివేసి నూతన గెస్ట్‌హౌస్ నిర్మాణానికి శంకుస్థాపనకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రూ.93 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నల్లగొండ కళాభారతిస్థలాన్ని పర్యవేక్షించి కేటీఆర్‌చే శంకుస్థాపనకు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.కలెక్టర్ ఆఫీస్ వరకు వివిధ జంక్షన్ల వద్ద ఏర్పాటు చేస్తున్న అభివృద్ధిని పరిశీలించి నాణ్యతతో పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేష్, కమిషనర్ కేవీ.రమణాచారి, ఆర్అండ్‌బీ ఈఈ, ఇతర మున్సిపల్,ఇంజనీరింగ్,ఆర్ అండ్ బి అధికారులు కౌన్సిలర్లు గోగుల శ్రీనివాస్, పబ్బు సందీప్, పున్న గణేష్, జమాల్‌ఖాద్రి, పట్టణకార్యదర్శి సంధినేని జనార్దన్‌రావు, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల పై ఉక్కుపాదం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలని వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి సంబంధిత అధికారులకు, పోలీసుశాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, డీజీపీ అంజనీకుమార్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు, జిల్లాలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంతో సరిహద్దు ఉన్నందున నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో నకిలీ విత్తనాలు లేకుండా చేస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను చెలామణి కాకుండా అరికట్టడంలో చేపట్టవలసిన చర్యల గురించి వివరించి ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రతిరోజూ తనిఖీలు నిర్వహించి కల్తీ విత్తనాలు లేకుండా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ అపూర్వ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుచరిత, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ :నకిలీ విత్తనాలను పకడ్బందీగా అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి సూచించారు. రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి మంగళవారం ఆ హైదరాబాద్ నుండి రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పమేలా సత్పతి, డీసీపీ రాజేష్‌చంద్ర, జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



ఒకే ఒక్క ఓటుతో రూ.6వేల కోట్లతో త్వరితగతిన పురోగతి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

2014, 2018 ఎన్నికల్లో వేసిన ఒకే ఒక్క ఓటు సూర్యాపేటను జిల్లా కేంద్రంగా మార్చడమే కాకుండా సూర్యాపేట రూపురేఖలనే మార్చి వేసిందని రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. అదే ఓటు సూర్యాపేట కు మెడికల్ కళాశాల తెప్పించిందని, సద్దులచెరువు, పుల్లారెడ్డి చెరువులను మినీ ట్యాంక్ బండలుగా మార్చిందని ఆయన చెప్పారు.పట్టణంలోని వివిధ వార్డులలో సుమారు రూ.11కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపనలు చేసిన అనంతరం మాట్లాడారు. వరుసగా రెండు ఎన్నికల్లో వేసిన ఓటే పట్టణ సుందరీకరణకు దోహదపడిందన్నారు సూర్యాపేట రోల్ మోడల్ పట్టణంగా రూపు దిద్దుకుంటుంది అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ మీద అభిమానంతో వేసిన ఓటే అన్నది ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా పరిషత్ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్,మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్టకిశోర్,వార్డ్ కౌన్సిలర్లు పద్మ , లక్ష్మి మకత్ లాల్, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి , చిరివెళ్ళ లక్ష్మి కాంతమ్మ ,కాడారి సతీష్ యాదవ్, గంగ లింగారెడ్డి, ఎలిమినేటి అభయ్, జహీర్, గుండపు నేని కిరణ్, చల్లా లక్ష్మికాంత్,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వైర్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు గుర్రం సత్యనారయణ రెడ్డి, ఉప్పల ఆనంద్, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారయణ , ప్రధాన కార్యదర్శి బూర బాలర్ సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఆయిలకుంటను ఎస్సారెస్పీ నీటితో నింపాలి

చివ్వెంల :మండలంలోని ఐలాపురం గ్రామంలోని ఆయిలకుంట వర్షం (ఆధారిత కుంట),మండు వేసవి ఎండాకాలం వలన కుంట ఎండిపోయిన కారణంగా ఆయకట్టు రైతులు వ్యవసాయం చేసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆయిల కుంటను బాలెంల గ్రామం దగ్గర 1500 మీటర్ల దూరంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువ వరకు పైపులైన్ మంజూరు చేసి ఆయిలకుంటకు అనుసంధానం చేసి నీటితో నింపినట్లయితే రైతులకు వ్యవసాయం చేసుకొనుటకు ఉపయోగపడుతుంది అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని మంగళవారం ఐలాపురం గ్రామ సర్పంచ్ భర్త బోడపట్ల శ్రీను కలిసి వినతిపత్రం అందజేశారు.ఇదే విషయమై మంత్రి స్పందించి ఎల్లుండి ఆయిలకుంటను సందర్శించి సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్ చెక్‌పవర్ రద్దు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం కుంకుడు చెట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ రమావత్ ప్రియాంక చెక్ పవర్‌ను రద్దుచేస్తూ డివిజన్ పంచాయతీ అధికారి ప్రతాప్ ఉత్తర్వులు జారీ చేశారని మండల ఎంపీడీఓ విజయకుమారీ మంగళవారం తెలిపారు. నిధులు దుర్వినియోగంపై పంచాయతీ ఉన్నతాధికారులకు గ్రామస్తులు, వార్డు మెంబర్లు మార్చి 20 న జిల్లా పంచాయతీ అధికారులకు పిర్యాదు చేశారు. దీనిపై డివిజన్ పంచాయతీ అధికారులు వార్డు మెంబర్లను, ప్రజలను విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి మెమరెండం సమర్పించారు. దీంతో సర్పంచికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు తెలిపారు. దీనిపై సర్పంచి సరైన వివరణ ఇవ్వక పోవడంతో చెక్ పవర్ రద్దు చేస్తూ మంగళవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు. ప్రస్తుతం చెక్ పవర్ ఎంపీడీఓకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

బొడ్రాయి హోమం వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గ్రామ ఆరాధ దేవత అయినటువంటి బొడ్రాయి ప్రతిష్టించే కార్యక్రమం సందర్భంగా మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో పాత ఊర్లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సమీపాన ఏర్పాటు చేసే బొడ్రాయి వద్ద అర్చకులు వేదమంత్రాలు చదువుతూ యజ్ఞ హోమం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై నవధాన్యాలు చల్లుతూ హోమ పూజలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ శివారు చుట్టూ వేదమంత్రాలు చదువుతూ పొత్తి పోశారు. తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో గ్రామ శివారు చుట్టూ బలిజల్లే కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కె లింగారెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, నాయిని మాధవరెడ్డి, ఉప సర్పంచ్ గంధం సురేష్, ఎంపీటీసీలు వి తిరుపతమ్మ కాశయ్య, శివ గౌడ్, వార్డు సభ్యులు ఎలిమినేటి సాయి, కోడిదాల వెంకటయ్య, భామండ్ల దుర్గయ్య, వెంకటేష్, యాదగిరి,వస్కుల బొక్కలయ, వివిధ వార్డు సభ్యులు అర్చకులు సదాశివశర్మ, పాల గణపతి శర్మ, ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

నందికొండను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత అభివృద్ధి చేసి చూపిన ఘనత కేసిఆర్‌దేనని, అందుకే కేసిఆర్ పార్టీకి రుణపడి ఉంటామని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ (నందికొండ) మున్సిపాలిటీలో మన వార్డుకి మన ఎమ్మెల్యే అనే కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గత 60 ఏళ్ళ క్రితం నాగార్జునసాగర్‌కు బ్రతుకుతెరువుకు కోసం ఇక్కడికి వచ్చిన పట్టణ ప్రజలకు సొంతింటి కలను కేసీఆర్ నెరవేర్చారని తెలిపారు. నాగార్జునసాగర్ పట్టణంలో లో ఎస్.డి.ఎఫ్ నిదుల నుండి 25 కోట్ల రూపాయలను వెచ్చించి మంచినీటి సమస్యతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్ కే సాధ్యమైందని తెలిపారు.

కమలా నెహ్రూ దవాఖానా ఆకస్మిక తనిఖీ

నాగార్జునసాగర్ కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిని ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం దవాఖానలో బయోమెట్రిక్, ఓపి సేవలు, రికార్డులు పరిశీలించి రివ్యూ నిర్వహించారు. కమలా నెహ్రూ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు వైద్య సౌకర్యాల గురించి ఆడిగితెలుసుకున్నారు. వైద్యులు 24 గంటలపాటు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కమలా నెహ్రూ ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుతో డయాలసిస్ రోగుల కష్టాలు కూడా తీరాయన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్మెన్ అనూష శరత్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ జువాజీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి, మోదుకూరి రాంబాబు, వైస్ చైర్మన్ మంద రఘువీర్ బిన్నీ, కౌన్సిలర్లు రమావత్ మంత నాయక్, రమేష్ జి, ఈర్ల రామకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, టౌన్ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణ, బీసీ సెల్ నాయకులు ఊర శీను, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమాలలో ప్రవేశం కోసం ఈనెల16 నుండి 25వ తేదీ వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మర్రిగూడ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివ స్వరూప రాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ, గ్రూపుల్లో ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు www. tsmod-elshools.com వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు.